# Coaching Classes started for UGC- NET / SET

**తేది: 05.12.2018**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో యుజిసి నిధులతో నెట్, సెట్, పోలీసు ఉద్యోగాలకు శిక్షణతో పాటు టీచర్ ట్రైనింగ్‌కు శిక్షణను ప్రాంభించినట్లు వర్శిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. పెంచులయ్య తెలిపారు. బుధవారం వర్శిటీ భాషా భవనంలో యుజిసి సెల్ ఆధ్వర్యంలో శిక్షణా కేంద్రం ప్రారంభ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కుప్పం అర్బన్ సిఐ జి.టి.నాయుడు మాట్లాడుతూ...ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఇలాంటి కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కుప్పం ప్రాంతానికి చెందిన విద్యార్థులు వర్శిటీలో చదువుతో పాటు ఇలాంటి శిక్షణా కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. అదేవిధంగా పోలీసు పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోలీసుల ఎంపికలో పాల్గొనాలన్నారు.

ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పెంచులయ్య మాట్లాడుతూ... యుజిసి నిధులతో నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమం వర్శిటీ ప్రాంగణంలో సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. వర్శిటీలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మాత్రమే ఈ శిక్షణలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ శిక్షణ నెల రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, కావున విద్యార్థులందరూ ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని వర్శిటీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుజిసి సెల్ కోఆర్డినేటర్ డా.విజయవర్ధిని, డా.సుశీల తదితరులు పాల్గొన్నారు.






DRAVIDIAN NIVERSITY
KUPPAM 7426
Inaugura f
Coachi Cla se GC-N / SET
Schemes
Students

